


# నవభూమి

## జిల్లా అనుబంధం

25 మే,2025 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


# కలెక్టర్ ఆలోచనలో మరో మార్గదర్శకం బయోచార్

- జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష





**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్ అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను శనివారం నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్టు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ తెలిపి, ఈ ప్రయోగం చేసి చూపించారు దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు. బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారు. మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు



# కష్టం రుణం తీర్చుకుంటది

- ఆర్టీఐ కమీషనర్ పివి శ్రీనివాస్
- మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను



**ఖమ్మం మే 24 నవభూమి ప్రతినిధి:** విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు, జీవితంలో ఆటుపోట్లు, తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన, సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జివి, బిచ్చాల తిరుమలరావు, ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. కానీ నాతో భౌతికంగా విడిపోయిన వ్యక్తులు ఈరోజు ఉండుంటే నాకంటే ఎక్కువ సంతోష పడేవారు. అందులో ముఖ్యులు నూకల నరేష్ రెడ్డి, మా అమ్మ గారు, అదేవిధంగా బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. అభిమానం పొందుటంలో ఉన్న తృప్తి ఏ పదవితోకానీ, డబ్బుతో కానీ వెలకట్టలేనిదన్నారు. కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. పీవీ శ్రీనివాస్ సహచరిణి సృజన మాట్లాడుతూ.. ఉద్యమం ద్వారా జీవితంలో పడ్డ కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరుతో పలకరించడంతో పాటు ఆ చల్లని సముద్ర గర్భం పాట పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది. అదేవిధంగా పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు, అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీ న్యూస్ బ్యూరో వెన్నెబొయిన సాంబశివరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షకార్యదర్శులు వనం వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరావు, కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్, ప్రకృతి వైద్యులు కెవై రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్, కూరపాటి రంగరాజు, కె దిలీప్, యర్రమల్ల శ్రీను, నందగిరి శ్రీను, సాగర్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, వర్తక సంఘం జిల్లా నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, రైతుసంఘ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, మందుల ఉపేందర్, చక్రవర్తి, జగదీష్, ఐజేయు నాయకులు వేణు, భూపాల్, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆకుల గాంధీ, పారా నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ప్రముఖ గాయకులు ఎస్.పాల్, పరకాల అజయ్, విజయ్, పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి మైనర్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

2

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 24:** చేపట్టిన అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో



చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలి







**(1 వ పేజీ తరువాయి)** గ్రామంలో ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి దహనం

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 24:** వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టైజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు. ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్, ఖమ్మం రూరల్, ఖానాపురం హావేలి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా, తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు, విఎం బంజర, ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పసుపులేటి వివాహ వేడుకల్లో ప్రముఖులు

- తుమ్మల ,వద్దిరాజు, మువ్వా, సండ్ర, మట్టా
- నూతన వధువులకు ఆశీర్వాదం









**సత్తుపల్లి, నవభూమి, మే 24 :** విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు కుమార్తె కావ్య,మహేష్ ల వివాహ వేడుక స్థానిక లక్ష్మీ ప్రసన్న కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది . వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు, అధికారులు, అనధికారులు, ప్రముఖులు, విద్యాసంస్థల, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు, సహాయ పోలీస్ కమాండెంట్లు, సత్తుపల్లి ,వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, వరప్రసాద్ , ట్రాన్స్కో ఏడీఈ కిరణ్ కుమార్ , సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ అధ్యక్షులు గుర్రం కాంతారావు, బిజెపి ,సిపిఎం, సిపిఐ తదితర పార్టీల బాధ్యులు, ఖమ్మం ,పాలేరు, మధిర, కామేపల్లి, సత్తుపల్లి డివిజన్ ల విద్యాసంస్థల సంఘ ప్రతినిధులు , లైన్స్ క్లబ్, సృజన, లైవ్ , నవరస కళాపరిషత్ తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు







**టేకులపల్లి / కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** వాహన తనిఖీలలో మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిషేదిత గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీసులు. శనివారం ఉదయం 11:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో గల సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు, ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3,49,00,000 రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్, కారును మరియు 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం, కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఇట్టి గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఇట్టి గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్, ఎస్సై ఏ.రాజేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# హైదరాబాద్‌కు మరో 800 ఈవీ బస్సులు కేటాయించండి

- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 24:** ఢిల్లీ: హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు (ఈవీ) కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫిట్టెడ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

# ఆర్టీఏ కమిషనర్ పివికి టియుడబ్ల్యుజె (ఐజెయు) అభినందనలు



ఖమ్మం, నవభూమి మే 24: రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సినియర్ జర్నలిస్ట్ ,ఖమ్మం నగర వాసి పి వి శ్రీనివాస్ రావు కు టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటి అభినందనలు తెలిపింది. కమీషనర్ గా నియమితులైన అనంతరం తొలిసారిగా జిల్లాకు చేరుకున్న ఆయణ్ణి శనివారం పి. వి మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక ఐ ఎం ఏ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారీ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్ ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,యూనియన్ జిల్లా కోశాధికారి జనతా శివ,జనార్ధనాచారి,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం,వసువులేటి సత్యనారాయణ,ఏలూరి వేణుగోపాల్ రావు,కొత్తూరి రమేశ్,నారాయణ రావు ,మామిడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యంగ పరమైన సమాచార హక్కు చట్టం కమీషనర్ గా జర్నలిస్టుగా అవకాశం దక్కడం జర్నలిస్టు సమాజానికి ఎంతో గర్వకారణమని,గతంలో కూడా సినియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బుద్దా మురళీ లు అవకాశం దక్కించుకున్నారు.సమాచార శాఖ హక్కు చట్టంకు గత కొంత కాలంగా కమీషనర్లు లేక వేలాది ధరఖాస్తులు పేరుకుపోయాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచించారు

# పాలిసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు




ఖమ్మం నవభూమి మే 24: తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో సరయు 120మార్కులకు గాను 109 మార్కులతో రాష్ట్రస్థాయి187వ ర్యాంక్, ప్రణవి 106 మార్కులతో 339వ ర్యాంక్, వెంకట వర్షిత్ 107 మార్కులతో 481 ర్యాంక్, చరిత 103 మార్కులతో 529 ర్యాంక్ శాహిస్త 99 మార్కులతో 1340 ర్యాంకు మాన్విత 94.5 మార్కులతో 1357 ర్యాంకు హమ్సికా 91 మార్కులతో 1823 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల నలుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 11 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు

# అదుపులోకి నాటు సారా తయారీ దారులు



టేకులపల్లి మే 24 నవభూమి ప్రతినిధి: చింతోనిచలక తండ శివారు ప్రాంతాల్లో నాటు సారా తయారీ చేస్తున్న బానోత్ రమేష్, నున్నావత్ శంకర్లు పట్టుబడినట్లు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సి హెచ్ శ్రీహరి రావు తెలిపారు. వీరి దగ్గర 20 కేజీల బెల్లం, 2 కేజీల పట్టిక, 2 లీటర్ల నాటు సారాయి, బజాజ్ ప్లాటినా బైక్ పట్టుబడినట్లు తెలిపారు. 30 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకట్, హనుమంతరావు పాల్గొన్నట్లు తెలిపారు

# అమ్మయ్య..ఎట్టకేలకు మణుగూరు పోలీస్ స్టేషన్‌కు ఒక ఇన్స్పెక్టర్ దొరికారు

కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ కు ఎట్టకేలకు ఒక ఇన్స్పెక్టర్ దొరికారు. అక్కడి సీఐ ఏసీబీ చిక్కిన నాటి నుండి ఖాళీగా ఉన్న ఇన్స్పెక్టర్ పోస్ట్ శనివారం భర్తీ అయింది. జోన్లో పలువురు సిఐలు బదిలీలు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు మణుగూరు నూతన ఇన్స్పెక్టర్ గా నాగబాబు ను బదిలీ చేశారు. నాగబాబు ఖాజీపేట ట్రాఫిక్ పీ ఎస్ నుండి మణుగూరు కు బదిలీ పై వస్తున్నారు. కాగా కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ గా ప్రతాప్ శు క్రవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి ఇన్స్పెక్టర్ రమేష్ కు బదిలీ అవ్వగా ఆయన రిలీవ్ కాలేదు. బదిలీ ఆగిందని భావించారు. ప్రస్తుతం రమేష్ సరస్వతి పుష్కర డ్యూటీ లో ఉన్నారు

# వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

■ రాష్ట్ర పరిశీలకులు సైట్ ( ఎస్ఐఈ టి) డైరెక్టర్ విజయలక్ష్మి










పాల్వంచ టౌన్ మే 24 నవభూమి ప్రతినిధి: పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమ్ముగూడెం లో జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని శనివారం సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా జూన్ 12 నుంచి మొదలవుతున్న నూతన విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని కూడా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, విద్యార్థుల కోసం నిరంతరం సబ్జెక్టు పట్ల అవగాహనను పెంపొందించుకోవలసిన బాధ్యత ఉంటుందని అన్నారు. ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉపాధ్యాయుల ద్వారా వినడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వబోతున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ ను పరిశీలించేందుకు పాల్వంచలోని నెహ్రూ నగర్ నందు నిర్వహిస్తున్న స్టిచ్చింగ్ సెంటర్ ను సందర్శించినారు ఈ సందర్భంగా టైలర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ, జూన్ 12 పాఠశాల పున: ప్రారంభం నాటికి ఒక జత యూనిఫామ్ ను సిద్ధం చేసి విద్యార్థులకు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని టైలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్.కె సైదులు, ఎస్ హెచ్ జి సభ్యులు, మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు

# పేరుకే కుర్చీలు... కూర్చుంటే కింద పడిపోవాల్సిందే!



ఇల్లెందు మే 24, నవభూమి ప్రతినిధి: ఇల్లెందు ఆర్టీసీ బస్టాండు పరిస్థితి నిత్యం ప్రయాణించే పౌరుల సహనాన్ని పరీక్షిస్తోంది. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీలు పేరుకే ఉన్నట్టు తయారయ్యాయి. వాస్తవానికి కూర్చోవడమే ఓ సాహసం. తగిన సపోర్ట్ లేకుండా కూర్చుంటే కింద పడిపోవాల్సిందే. పట్టించుకునే నాథుడు లేని పరిస్థితి బాధితులను నలుపుతోంది. అన్ని సదుపాయాలు కల్పించాల్సిన బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస భద్రత కల్పించే సీట్లు కూడా బాగాలేకపోవడం తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటోంది. మాకేం.. ఆదాయం వస్తే చాలు అన్న ధోరణితో అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కుర్చీలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తుండగా, ఉన్నవైనా మరమ్మత్తు చేయడంలో అధికారులు ఆసక్తి చూపకపోవడం గమనార్హం.

**వంగిపోయిన కుర్చీలు:**

ప్రయాణికులను అశ్రద్ధకు గురి చేస్తుండగా, బస్సుల కోసం వేచి చూసే సమయంలో కూర్చోవడానికి వీలుకాక తటస్థంగా నిలబడి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ప్రయాణికులు దీనిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పై స్థాయి అధికారులు దీన్ని గమనించి తక్షణమే సంబంధిత అధికారులను చర్యలు తీసుకునేలా చేస్తే మంచిదని కోరుతున్నారు. ఇలాంటి ప్రాథమిక సౌకర్యాలపై కూడా సంబంధిత శాఖ అలక్ష్యం చూపడం విచారకరం. జన సేవలో భాగంగా బస్టాండ్‌ను పునరుద్ధరించాలని, ప్రయాణికులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- 80 కు పైగా కంపెనీలలో 5 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- 100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం
- వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం









**ఖమ్మం/వైరా,నవభూమి, మే 24:** యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని , యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కెనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. వైరా చెరువు కాల్వల పునరుద్ధరణ కోసం 44 కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిన్న నీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు దాదాపు 21 వేల కోట్లతో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు.చీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

- స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్






**దమ్మపేట మే 24 నవభూమి:** దమ్మపేట మండల కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్ పిలుపునివ్వడం జరిగింది. దమ్మపేటలో భారీ ప్రదర్శన నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో సోమనాథ్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని.రైతులకు గిట్టుబాటు ధరను పార్లమెంట్ లో ఆమోదించి చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య,అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్ లు.దమ్మపేట రాయల చంద్రశేఖర్ ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో వారు రైతులకు పిలుపునిచ్చారు.బహిరంగ సభకు ముందు దమ్మపేట బస్టాండ్ సెంటర్ నుంచి సెంటర్, మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సెంటర్ బహిరంగ సభ ప్రాంగణం వరకు భారీ ఎత్తున అరుణోదయ కళాకారులతో ఎర్ర కావత్ నిర్వహిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. బహిరంగ సభలోను సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య.సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ లు మాట్లాడుతూ.మోడీ అధికారంలోకి రావడానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వడమే కాకుండా స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకులో వేస్తానని మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు అన్యాయం చేశారని.ఢిల్లీ కేంద్రంగా 13 నెలలుగా ఐక్య రైతు ఉద్యమం కొనసాగింది.750 మంది రైతుల ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు.చివరికి రైతాంగనికి క్షమాపణ చెప్పి 3 నల్ల చట్టాలు ప్రకటించారు.కానీ మరో విధంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిర్మించి చట్టం చేయడానికి ప్రయత్నిస్తూ రాన్ని ఇది మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు భిన్నం కాదని.రైతుల్ని అప్పుల భారం పెంచే విధంగా ఉపయోగపడుతూ ఉందని దీని వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసీలు,గిరిజనులు ఇతరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కబ్జా లో ఉన్న గిరిజనులకు,పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క బహిరంగ సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర ఎంకన్న అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకలకుంట రవి, మాస్ లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము, నాయిని రాజు, గోకినేపల్లి ప్రభాకర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కెచ్చల కల్పన, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరబాబు, నాగేశ్వరరావు మార్చి లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అమర్లపూడి శరత్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత నరేష్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి మే 24-** మండల పరిధిలోనే రమణా తండాలో శనివారం జరిగిన రామావత్ స్వప్న మల్సూర్ ల వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు శ్రీనివాస్ ఉపేందర్ వీరన్న నగేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా సుబ్లేడ్ గ్రామంలో జరిగిన బోడ లక్ష్మి దేవల బాబు పెళ్లి వేడుకలలో నరేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కాంక్షించారు అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## 26న పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ

**తిరుమలాయపాలెం నవభూమి మే 24-** పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం సోమవారంనాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తిరుమలాయ పాలెం నందు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ సీతారామరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు కావున రైతు సోదరులు పట్టా పాస్బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు తీసుకుని రావాలని ఆయన తెలిపారుఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరు మండలానికి 250 క్వింటాళ్ల జిలుగులు, 150 క్వింటాళ్ల జనుము మరియు 5 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు వచ్చినాయి జిలుగుల ధర 30 కేజీల బస్తా 2137.50 రూపాయలు, జనుము 40 కేజీల బస్తా రూపాయలు 2510పిల్లి పెసలు 20 కేజీల బస్తా రూపాయలు 2055 మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారాంరెడ్డి తెలిపారు

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి, టిపిటిఎఫ్

**తిరుమలాయాపాలెం, నవభూమి మే 24:** ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. పిండిప్రోలు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించిన ఆయన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగులో ఉన్న 5 డి ఎ (కరువు భత్యం) లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరాలు ముగుస్తున్న కొత్త పే స్కేల్స్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా విధానాలను ప్రైవేట్ విద్యారంగంలో కూడా అమలు చేయాలని, వృత్యంతర శిక్షణ ఉపాధ్యాలందరికీ అవసరమేనని అన్నారు. బదిలీలు ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, పోస్టులు ఖాళీ ఉండి కూడా అర్హత కలిగి ఉన్న ఉపాధ్యాయులు ప్రమోషన్స్కు నోచుకోక ఉద్యోగ విరమణ చేస్తున్నారని అన్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయులకు కేవలం పెన్షన్ మాత్రమే పొందుతున్నారని, ఉద్యోగవిరమణ పొందిన తర్వాత రావలసిన సొమ్ము ప్రభుత్వం నుండి అందకపోవడం వల్ల తీవ్ర మానసిక వేదన గురవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, జిల్లా కౌన్సిలర్ డి.వీరభద్రం, మండల శాఖ బాధ్యులు బి వీరబాబు, భద్రయ్య బి .రవికిషోర్, ప్రశాంత్, శరత్ బాబు, వసంత రాణి, సూక్యా, హరిలాల్, అరుణదేవి తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంలో జోడెడ్లలా సంక్షేమం...!

- నిర్ణీత గడువు లోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**తిరుమలాయపాలెం నవభూమి మే 25-** కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం కూసుమంచి మండలాల్లో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 3.75 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 3.15 కోట్లతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, చిన్న పోచారం నుండి కిష్టాపురం తాళ్ళచెరువు జెడ్పి రోడ్డు వరకు 2.80 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట-అశ్వరావుపేట రోడ్డు నందు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లకు ప్రాధాన్యత నిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా నిరుపేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల ఇన్ చార్జి తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ పార్టీ నాయకులు కే మోహన్ రావు చిమ్మ జడల నగేష్ అజ్మీరా బాలాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల నియామక పరీక్ష కేంద్రం వద్ద

# సెక్షన్ 163 బిఎన్ఎన్ఎస్ యాక్ట్ అమలు

**ఖమ్మం క్రైం, నవభూమి, మే 24:** నగరంలోని స్వర్ణ భరత ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మే 25న ఆదివారం గ్రామపాలన అధికారుల (జీపీఓ) నియామక పరీక్షలో భాగంగా అర్హత కలిగిన మాజీ వీఆర్ఓ, వీఆర్ఏ లను నియమించటానికి సంబంధించి నిర్వహించే పరిక్షల సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎన్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నిరంతర శ్రామికుడు పీవీ శ్రీనివాస్, అభినందన సభలో వక్తలు





**తిరుమలాయపాలెం నవభూమి మే 24-** కింది స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరినప్పటికీ పీవీ శ్రీనివాస్ నిరంతర శ్రామికుడని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచా %టఎ%ర హక్కు చట్టం కమిషనర్ గా నియమించిన అనంతరం తొలిసారిగా ఖమ్మం జిల్లా వచ్చిన సందర్భంగా మిత్రులు , ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బాల్యం నుండి చదువు విషయంలో విద్యార్థి, యువజన సంఘంతోపాటు క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ పాల్గొన్నారని చెప్పారు. అలాగే పత్రికా రంగంలో అడుగుపెట్టి నూతన ఒరవడి సృష్టించి చరిత్రలో ఒక పేజీ ఏర్పాటు చేసుకున్నారని కొనియాడారు. చిన్ననాటి నుండి కష్టించి పనిచేసే స్వభావం కలిగిన ఈనాటి వరకు పడిన కష్టాలు నష్టాలు ఎరుకలు ఇబ్బందుల్లో చిన్ననాటి మిత్రులు తలపోసుకున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తద్వారా ఆయన కూడా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్ ఎస్ జయపాల్, బి ప్రవీణ్, మోహన్, , ఎస్ విజయ్, కే దిలీప్, డీ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి

**బూర్గంపాడు మే 24 నవభూమి:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసంలో పలు అభివృద్ధి పథకాలకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పరిధిలో మొరంపల్లి బంజర గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి వినతి పత్రాన్ని అందజేసీ వివరించడం జరిగింది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుకు వెళుతున్న పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్న విషయాలను వారికి తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ వినతి పత్రాలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం వీరారెడ్డి ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలిపారు.



# కమ్యూనిస్టు ధీశాలి గిరి ప్రసాద్

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం
- సీపీఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నల్లమల్ల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి




**పాల్వంచ టౌన్ మే 24 నవభూమి ప్రతినిధి:** కార్మిక, కర్షక, పేద గిరిజన ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన కమ్యూనిస్టు నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి యువతరానికి, కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్వంచ తాలుకా కేంద్రంగా గెరిల్లా దళాలకు నాయకత్వం వహించిన ఆయన గిరి దళం పేరుతో గిరిజన ప్రాంతాలలో పోడు భూముల సమస్యలు, భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా సాయుద పోరాటంలో తన దళ సభ్యులు సోయం గంగులు, ఉయ్యాల పుల్లయ్య, కోంద్రు చిన్న నాగులు, తదితర సహచరులుగా, పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపాడు, కొత్తగూడెం, ప్రాంతాలలో దళాలు జరిపిన దాడుల్లో గిరి ప్రసాద్ నాయకత్వం వహించిన గొప్ప ఆదర్శ నాయకుడని, సీపీఐ పార్టీ రాష్ట్ర ,జాతీయ ఉప కార్యదర్శి గా, యంయల్ఎ, యంపీగా ప్రజలకు సేవలను అందించారని వారు కొనియాడారు. అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాడన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్ళు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వి.పద్మజ, గుండాల నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, అన్నరాపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీను, నరహరి నాగేశ్వరరావు, మనేం వెంకన్న, నిమ్మల రాంబాబు, రామాచారి, బీవీ సత్యనారాయణ, కరీం, ఖాసీం, బిల్లా రంగయ్య, కృష్ణ, భీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం,నవభూమి,మే 24:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శని వారంఆలయానికివచ్చినభక్తులకు జమ లాపురం గ్రామానికి చెందిన యర్రగుంట రాంబాబు-వెంకటలక్ష్మి దంపతులు వారి కుమారుడు చేతన్ శ్రీ సాయి పుట్టినరోజు సందర్భంగా,ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంశోభనాపురం గ్రామానికి చెందిన బెజవాడనాగరాజు-విద్యదంపతుల వితర ణతో అన్నదాన కార్యక్రమంఘనంగా నిర్వ హించారు.శ్రీ వేంకటేశ్వరఅన్నదాన సేవా సమితిఆధ్వర్యంలో ప్రతిశనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. అన్నదానం చేయదలచిన భక్తు లు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీదఅన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థలదాత, సేవాసమితి గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యా సాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజలక్ష్మి, సహాయ కార్యదర్శి చింతకిషోర్, కోశాధికారి వీరమా చినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, కాకుమాను



లీలాకృష్ణ, సోప్పవ రపు శ్రీనివాసరావు,సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్

## ఉగ్రవాదం మధ్య బంధాన్ని బహిర్గతం చేసింది: అమిత్ షా

- భారత భద్రతా విధానం ఇక స్వావలంబనతో, నిర్ణయాత్మకంగా మారింది
- ఆపరేషన్ సిందూర్: జాతీయ భద్రతలో కీలక మలుపు

**హైదరాబాద్, 24 మే (నవభూమి):** హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదానికి 'సానుభూతిపరుడు' కాకుండా 'రక్షకుడు'గా ఉన్నదని ధృవీకరించబడిందన్నారు. మే 8న ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో శత్రు భూభాగంలో తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం ద్వారా భారత దళాల ధైర్యం, నిఘా ఖచ్చితత్వం, మోడీ ప్రభుత్వ సంకల్పం స్పష్టమయ్యాయి. బీఎస్ఎఫ్ ఇన్వెస్టిచర్ వేడుకలో ఆయన మాట్లాడుతూ, "భారతదేశం ఇక కేవలం స్పందించదు, ప్రతీకారం తీసుకుంటుంది. ఇది ఉగ్రవాదంపై ఒక నిర్ణయాత్మక దశ," అని చెప్పారు. గతంలో సర్జికల్ దాడులు, వైమానిక దాడులు, ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ యుద్ధ తత్వంలో వస్తున్న మార్పుని సూచిస్తున్నాయని వివరించారు. బీఎస్ఎఫ్



దళాలు ఎడారి వేడి, మంచు తుపానులు అన్నీ తట్టుకుని దేశాన్ని రక్షిస్తున్నందుకుగాను వారికి హెూంమంత్రి ప్రాశంసలు అర్పించారు. బీఎస్ఎఫ్ తొలి డైరెక్టర్ జనరల్ రుస్తుంజీ సేవలను స్మరించుకుంటూ, 25 బెటాలియన్ల నుంచి 192కి ఎదిగిన దళవృద్ధిని గుర్తు చేశారు. "భద్రత ముందు దేశం ముందు" అనే తత్వంతో, భారత్ భద్రతను ఇక బాహ్య ఒత్తిళ్లకే కాక, స్వచ్ఛందంగా నిర్వచించుకుంటుందని షా తెలిపారు.

# బాలాజి వృద్ధఆశ్రమంలో వైద్య శిబిరం



**ఎర్రుపాలెం, నవభూమి, మే 24:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని బాలాజీ వృద్ధ ఆశ్రమంలో బనిగండ్లపాడు పిహెచ్సి ఆధ్వర్యంలో జమలాపురం పల్లె దవఖాన హెల్త్ అధికారి సిహెచ్ కుమారి, సిబ్బందిశనివారంవైద్యశిబిరంనిర్వహించారు. ఇందులో భాగంగా వృద్దులకు బిపి,షుగర్,చెక్ చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుమారి మాట్లా డుతూ ఉప్పు అధికంగా వుండే ఆహార పదార్ధలతగ్గించాలన్నారు. రోజు ఎక్సర్సై జ్,మెడిటేషన్ వంటివి చేయాలని అన్నా రు. ఆరోగ్యంగా ఉండాలంటే మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి సాయి రెడ్డి,ఏఎన్ఎం బి అరుణ,ఆశా కార్యకర్తలు ఏ నాగమణి,బి సునీత, వృద్ధ ఆశ్రమ మేనేజర్ వెంకట నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, నవభూమి, మే24 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమి చ్చారు. ప్రధాన అర్చకులుఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతా లతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యా ణంలో భాగంగా ప్రధాన అర్చకులు శ్రీని వాస శర్మ ఆధ్వర్యంలో నిత్యకల్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని,అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికినివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ, సాయి అభిలాష్ శర్మ,అర్చకులురాజీవ్ శర్మ,వెంకట రమణ, మురళీ మోహన్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి, ఎంరఘురామ కృష్ణశాస్త్రి, ఆలయసిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉంది: గుత్తా సీతయ్య



**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని జిల్లా తెలుగు దేశంనాయకులుగుత్తసీతయ్యతెలిపారు. తెలుగుదేశంపార్టీ మండలకమిటీ సర్వ సభ్య సమావేశం మండల కార్యాలయం లోమండల కన్వీనర్ దోమందుల సామేలు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికలపరిశీలకులు గుత్తాసీతయ్య హాజ రై మండలంలోనిఅన్ని గ్రామాల గ్రామశాఖ కమిటీలనుసమావేశంలో పరిచయంచేశా రు. రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి పార్టీ ఆదేశా లతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీఅభ్యర్థులను గెలిపిం చేందుకు కార్యకర్తలు పనిచేయాలన్నారు. మండలంలో పార్టీ కోసం ప్రతి కార్యకర్త పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో పార్టీ సత్తా చాటాలని కోరారు. అన్న నందమూరితారకరామారావు ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రంలో పురుడు పోసు కున్న తెలుగుదేశంపార్టీతెలంగాణ రాష్ట్రం లో ఎంతో పటిష్టమైన శక్తిగా ఇప్పటికీ ఉందని అన్నారు. సామేలు మాట్లాడుతూ పార్టీ పుట్టిన దగ్గరనుండిఇప్పటికీ తెలుగు దేశం కార్యకర్తలుగాఉండటంఎంతో సంతో షంగా ఉందనిఅన్నారు. పార్టీపూర్వ వైభ వం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు. మండలం స్థాయిలో, జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన వారే పార్టీని విడిపోయారని కార్యకర్తలు ఇంకాబలంగాతెలుగుదేశంపార్టీకి ఉన్నార ని వారంతా స్థానికసంస్థల ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను గెలిపిం చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీలు, జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం కోసం అధ్యక్షులుగా దోమందుల సామేలు, ఉపాధ్యక్షులుగా%జ%గోసు రామారా వు,ప్రధాన కార్యదర్శిగా గురిజాల సత్య నారాయణతో పాటుగా మరో 7 గురితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రపోజల్స్ జిల్లా కమిటీకి పంపడం జరిగింది. అదేవిధంగా మండలం మహిళా అధ్యక్షురాలుగా వుయ్యూరు మల్లిక, మైనారిటీసెల్ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా అజ్మీర వెంకటే శ్వర్లులను ఏకగ్రీవంగా ఎన్నుకొని జిల్లా కమిటీకి పంపడం జరిగింది. ఈసమావేశంలో గూడూరువెంకటేశ్వర రెడ్డి,జవ్వాది భాస్కరరావు, వేముల వెంకటేశ్వరరావు, కోగంటి సత్యనారాయణ, వంకాయలపాటి జగన్,డి మోహన్ రావు,కృష్ణారావు,యర మల కిషోర్ రెడ్డి, వీరమాచనేని వెంకట కృష్ణారావు,పి రాజా,ఎం వెంకన్న,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,ఎస్ కే లాలు,నాగిరెడ్డి,అన్ని గ్రామశాఖల కమిటీ లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం

- కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార గిరిప్రసాద్
- లక్షలాది ఏకరాల భూమిని పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నల్లమల 29వ వర్ధంతి



**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబిర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపఠానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబిర్ పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ దృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, భూక్యా శ్రీనివాస్, కేశవరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పర్షక లక్ష్మన్న సేవలు మరువలేనివి

- మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు

**గుండాల మే 24 నవభూమి:** గుండాల మండలం కాచనపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మన్న కు సందర్భాన్ని తెలియజేస్తు మాస్ లైన్ మండల నాయకులు బుర్రా వెంకన్న అధ్యక్షతన వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజన్న, జిల్లా నాయకులు మాచర్ల సత్యన్న, డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్నలు మాట్లాడుతూ కామ్రేడ్ వర్షిక లక్ష్మన్న సీనియర్ నాయకులు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ గ్రామ కార్యదర్శిగా ఐదు సంవత్సరాలుగా పార్టీ మండల కమిటీ సభ్యుడుగా కాచినపల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు ఎనలేని సేవచేసిన సీనియర్ నాయకులు, కాచనపల్లి ప్రాంతంలో పోడు భూముల సమస్య పోడు భూముల హక్కుల కోసం ముందుండి పోరాడిన నాయకులు, కుటుంబ సమస్యల నుండి గ్రామ అభివృద్ధి సమస్యల వరకు పరిష్కరించడంలో కపటంలేని పెద్ద మనిషిగా గుర్తింపు కలిగిన వ్యక్తి పార్టీ సభ్యులుగా గ్రామ పెద్దలుగా ఉండి అమరులైన వుకే రామయ్య దొర, ప్నూనెం సూరయ్య పటేల్, వుకే బుర్రయ్య, పూణెం శ్రీను, యనగంటి ముసలయ్య, యనగంటి పెద్ద నాయుడు, పూనెం నారాయణ, మల్కాపురి ఐలయ్య, పూసం నరసింహారావు, కుంజ సూరయ్య, కుంజ ఈరయ్య, ఊకే ఎర్రయ్య లాంటి గత పెద్దమనుషులతో ఇప్పుడున్న గ్రామ పెద్దలు ఊకే పోతయ్య దొర, పూనెం అశోక్ కుమార్ (పటేల్) పెద్దమనుషులు బోర్ర కళ్యాణి, పూనెం వెంకటేశ్వర్లు, పూనెం మల్లన్న స్వామి, లాంటి వాళ్లందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి గౌరవ పదమైన వ్యక్తిగత పేరు పొందిన మనిషి ప్రజలందరి సమస్యలను పరిష్కరించగలిగే పర్షక లక్ష్మన్న క్షణికవేషం ఆవరించి మన నుండి దూరం చేసింది. నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేకంపై జరుపుతున్న శ్రమ దోపిడి కి ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమాలలో ప్రజల పక్షాన నిలబడిన లక్ష్మన్న ఇక మనతో లేడని చెప్పడానికి లక్ష్మన్న మరణ కాచినపల్లి ప్రజలకే కాదు మండల ప్రజలకు తీరని లోటుగా భావిస్తున్నాం. లక్ష్మన్న కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ప్రజాపంథా మాస్ లైన్ సందర్భాన్ని



తెలియజేస్తూ సందర్భాన్ని ప్రకటిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శేఖర్, కొమరం శాంతయ్య, ఈసం చంద్రన్న, తెల్లం రాజు, గొజ్జల వెంకటేశ్వర్లు, పూనెం లక్ష్మయ్య, ఈసం సమ్మయ్య, ఎట్టి రాంబాబు, యానగంటి గణేష్, గట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

**ఇల్లెందు మే 24 నవభూమి ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను శనివారం జాతీయ కాయకల్ప బృందం సందర్శించారు. డాక్టర్ నిరంజన్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ స్వామి, రాధిక శర్మ, స్వామి పాల్గొని ఆస్పత్రిలో అన్ని విభాగాలు తనిఖీ చేశారు. స్వచ్ఛత సదుపాయాలు, బయో మెడికల్, వేస్ట్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, పారిశుద్ధ్య రికార్డు, నిర్వహణ, సిబ్బంది పనితీరు, హాస్పటల్లో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించారు. ముందుగా ఇంటర్నల్ క్వాలిఫై అయిన తర్వాత ఎక్స్టర్నల్ కాయకల్ప బృందం రావడం జరిగింది. ఆస్పత్రిలో పారిశుద్ధ్యం చర్యలు, వార్డుల శుభ్రత, లాండ్రీ, కిచెన్ లతోపాటు పరిసరాల పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్యం, పలు ముఖ్య అంశాలను పరిశీలించారు. స్వయంగా రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. వైద్యులకు పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల అన్ని విభాగాలలో మంచిగా ఉందని కొనియాడారు. వారితోపాటు స్థానిక ఆర్ ఎం ఓ డాక్టర్ రామ్ నివాస్ ఎండి, రేడియాలజిస్ట్ డాక్టర్ మాధురి, డాక్టర్ సుధా, నర్సింగ్ సూపర్డెంట్ ఆఫీసర్ నాగేంద్రమ్మ, ఫర్జానా, భారతి, ఐ సి ఎన్ సిస్టర్ ఆర్మీల, ఫార్మసిస్ట్ రజిని, శానిటేషన్ సూపర్వైజర్ జగదీష్ తదితరులు ఉన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించినకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్





**తిరుమలయపాలెం నవభూమి మే 24-** తిరుమలాయపాలెం మండల పరిధిలోని రమణ తండా .ఎర్రగడ్డ గ్రామాలలో నూతన జంటలను ఆశీర్వదించిన బెల్లం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజు.లింగన్న. కాంగ్రెస్ నాయకులు షేక్.కరీం.నల్లమల ప్రతాప్. చింతల ప్రతాప్.సుదర్శన్ తదితరులు ఉన్నారు

# పాలిసెట్‌లో గురుదత్తకు అత్యుత్తమ ర్యాంకులు



**ఇల్లెందు టౌన్ మే 24 నవభూమి ప్రతినిధి:** శనివారం ప్రకటించిన పాలీసెట్ ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నుండి రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంక్ లు సాధించినట్లు శ్రీ గురుదత్త కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పుట్టా విజయ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రియదర్శిని స్కూల్ కరెస్పాండెంట్ వంగపండ్ల మహేందర్ లు తెలిపారు. కోచింగ్ సెంటర్ కు చెందిన జి.చరణ్ 2007ర్యాంక్, పి. కావ్యశ్రీ 2378, ఎం సిద్ధార్థ 2691, ఎం వరుణ్ సందేశ్ లు 2786 ర్యాంకులు సాధించారని వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావ్ (డీవీ), యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు అభినందించారు

# రుద్రంపూర్ సిఈఆర్ క్లబ్ నందు బిసి, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం





**రుద్రంపూర్ మే 24 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షుడు, అమెరిశెట్టి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, రమేష్, లైసనింగ్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షులు అమెరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి లో అధికంగా 57 శాతం బీసీ, ఓబీసీ కార్మికులు ఉన్నారు అని వివరించారు. కానీ మనకి రావాల్సిన ప్రమోషన్స్ లో ఆర్ ఓ ఆర్ పద్ధతిని ఇంకా మేనేజ్మెంట్ అమలు చేయడం లేదని అన్నారు. కానీ ఇప్పుడు ఎంతో కష్టపడి మేనేజ్మెంట్ పై ఒత్తిడీ తెచ్చి 11 ఏరియాలలో లైసనింగ్ ఆఫీసర్స్ ని సాధించుకున్నాం ఇదీ మంచి శుభపరిణామం అని అన్నారు. ఇక బీసీ, ఓబీసీ ఉద్యోగాలకు ఎక్కడ అన్యాయం జరిగిన మనకి ప్రతి ఏరియా లో బ్రాంచ్ కమిటీ, లైసనింగ్ ఆఫీసర్ ఉంటారూ అని వాళ్ళను సంప్రదింది బీసీ, ఓబీసీ ఉంద్యోగులు వారి సమస్యను విన్నవించుకుంటే ఆ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తారు అని తెలిపారు. అంతేకాకుండా బీసీ, ఓబీసీ ఉద్యోగాలు అందరూ కలిసి కట్టుగా ముందుకు వచ్చి యాక్టివ్ గా అసోసియేషన్ కోసం పని చెయ్యాలి అని కోరారు. తద్వారా మనకి రావాల్సిన హక్కులు ఇంకా చాలా ఉన్నాయి అని వాటిని పోరాడి సాధించుకుందాం అని తెలిపారు. అనంతరం అధ్యక్ష,కార్యదర్శిని మరియు లైసనింగ్ ఆఫీసర్ ను బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో గణంగా సన్మానించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యెక్క సమావేశం లో వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేంద్ర, బుడిగ రాజేశ్వరరావు, వల్లల సాంబయ్యా, లిక్కి చంద్రశేఖర్ ప్రకాశ్, సాంబమూర్తి, సందబో యిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, కమల్, అశోక్, కోల హరీష్, ప్రభాకర్, ఈ. శ్రీనివాస్, కె, సమ్మయ్య, కె . నవీన్, మల్లికార్జున, రాంబాబు, ఎం. శ్రీనివాస్, కృష్ణ, సదానందం, నరసింహారావు, అది రాజేందర్, మహేష్, కుసానా నరేందర్, రాజేష్, గోపూ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి ధనవంతులు చేయూతనివ్వాలి

## ■ క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి



**గుండాల మే 24 నవభూమి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండాలలో గ్రాన్యూల్ అనే స్వచ్ఛంద సంస్థ వారు అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి డాక్టర్ మనీష్ రెడ్డి ద్వారా 15 మంది క్షయ వ్యాధి కి మందులు వాడుతున్న రోగులకు ఒక్కొక్కరికి 5 కిట్లా చొప్పున స్వతహాగా సుమారు 90 కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం, చికెన్ చేపలు గుడ్లు పన్నీరు పాలు మరియు పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని, వీరిలాగే సమాజంలోని పారిశ్రామికవేత్తలుధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, హెల్త్ అసిస్టెంట్ బిక్ష్య నాయక్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆధ్యాత్మిక మార్గం యోగ సాధన ద్వారానే సాధ్యం



**హైదరాబాద్, 24 మే (నవభూమి):** మానవుడికి కావలసినటువంటి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడం కోసం యోగ సాధన ప్రారంభించి నిరంతర సాధన తో ముందుకు వెళుతూ ఉంటే ఆధ్యాత్మిక మార్గంలో అద్భుతమైనటువంటి ఫలితాలను చూడడం జరుగుతుంది. ఆధ్యాత్మికంగా అంతర్ముఖ ప్రయాణం చేసి జీవన్ముక్తికి చేరుకోవాలని ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం తప్పనిసరి అవుతుంది ఆరోగ్యం లేకుండా అంతర్ముఖ ప్రయాణం జరగదు. అంతర్ముఖ ప్రయాణానికి బాహ్యముఖమైనటువంటి ఆరోగ్యం తప్పనిసరి ఇటువంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి మనో నియంత్రణ, శారీరక శ్రమ శ్వాస క్రమబద్ధీకరణ చాలా అవసరం అప్పుడు మనిషికి ఆరోగ్యంతో పాటుగా అంతర్ముఖ ప్రయాణం జరుగుతుంది ఆ తరుణంలో అనేక ఆధ్యాత్మిక రహస్యాలను ఛేదించగలుగుతాడు. ఇటువంటి గొప్ప విద్య కేవలం మన భారతదేశానికి ఒక బహుమతి లాగా లభించింది. అందుకే ప్రపంచ దేశాల నుండి అందరూ ఇక్కడికి వచ్చి ఆధ్యాత్మిక సాధనం నేర్చుకొని వెళ్తారు. మరి మన దేశంలో ఉన్న మనము ఈ ప్రపంచంలోనే ఏ ఒక్క దేశంలో ఆధ్యాత్మిక నేర్చుకోవడానికి వెళ్ళాము కారణం అక్కడ లేకపోవడం అది ఒక నిధి మన దగ్గర ఉండడం. అంతేకాదు ప్రపంచ దేశాల ఆధ్యాత్మిక ఏ సంస్థలు మన దేశంలో ఉండవు. కానీ మన భారతదేశం యొక్క ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రపంచమంతటా విస్తరించి ఉన్నాయి. అంటే మన భారతీయ ఆధ్యాత్మిక యోగ విద్య యొక్క గొప్పతనం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు ఈ భారతదేశంలో పుట్టి నేర్చుకొని సాధన చేసి అంతర్ముఖ ప్రయాణం చేయకపోతే ఈ జన్మకు అర్థము పరమార్థం ఉండదు. ఈ వాస్తవాన్ని గ్రహించి ఆధ్యాత్మిక మార్గంలో యోగసాధనలోకి ప్రవేశించాలని ప్రముఖ యోగ గురువు స్వధర్మయోగి యోగ సేవ రత్న అవార్డు గ్రహీత శ్రీ యోగీశ్వర్రెడ్డి లియజేశారు.

# సీనియర్ సిపిఐ కార్యకర్త కుటుంబానికి సానుభూతి తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి



**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం తెలగరామవరం గ్రామంలోని నారసాని శ్రీనివాసరావు చిన్నవయసులో మరణించడం చాలా బాధాకరమైన విషయమని వారి కుటుంబానికి జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా సిపిఐ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలనిన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల సిపిఐ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, బోళ్ల లక్ష్మారెడ్డి, కళ్లెంసత్యనారాయణ, చక్రయ కే. ఉపేందర్,శ్రీను, రామయ్య,మిర్యాల వెంకటేశ్వర్లు, నారసాని రమేష్ పాల్గొన్నారు

# పంజాబ్ నేషనల్ బ్యాంకును ప్రారంభించిన, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం





**కొత్తగూడెం మే 24 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్‌ను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిప్యూటీ జీఎం, సికింద్రాబాద్ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జి ఎం (సెక్యూరిటీ) లక్ష్మీనారాయణ , ఏ జి ఎం (పర్సనల్) రాజేంద్రప్రసాద్ డి జి ఎం (పర్సనల్) ముకుంద సత్యనారాయణ , డి వై పీ.ఎం బి. సుశీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ బ్యాంకు ద్వారా కొత్తగూడెంలోని పలు పరిశ్రమలకు మరియు ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించాలని కోరారు. అంతేకాకుండా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థలోని కార్మికులకు ఒక కోటి 25 లక్షలు ప్రమాద భీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఈ బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిబ్బందిని కోరారు

# పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

- గత ప్రభుత్వం ఎనిమిది లక్షల 19 వేల కోట్లు అప్పులు చేసింది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి మే 24** పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తామని రాష్ట్ర సమాచార శాఖ మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండా పాతర్లపాడు మహమ్మదాపురం తెట్టెలపాడు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఈ చిన్న ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు 200 యూనిట్లు ఉచిత రైతన్నలకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్ర సమితి నాయకులు ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఆ అప్పుకు వడ్డీ చెల్లిస్తూనే ఆర్థిక భారం రాష్ట్రంపై పడినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని పేర్కొన్నారు గ్రామాల్లో రహదారి సౌకర్యం కోసం వందలాది కోట్లు వెచ్చించి బీటీ రోడ్ను నిర్మాణాలు చేపడుతున్నామని రైతులు తమ వ్యవసాయ భూములు కొద్దో గొప్పో పోయినప్పటికీ అందరూ సహకరించాలని రెండు చేతులు జోడించి ఆయన రైతులను వేడుకొన్నారు నేను వస్తే వారానికి ఒకరోజు వచ్చే వాడిని అనునిత్యం రైతులు ప్రజలు రోజు నాలుగు సార్లు నడిచేది మీరేనని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ బావులు రహదారి పక్కనే ఉండి బీటీ రోడ్డు నిర్మాణంలో పోయినట్లయితే పక్కనే ఆ రైతు వ్యవసాయ భూమిలో బావులు తీయిస్తానని తెలిపారు.

రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన అన్నారు పాతర్లపాడు రాకాసి తండా గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం అభివృద్ధి సమక్షేమంకు పెద్దపీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు ప్రజలు సహకరించి ప్రభుత్వానికి అండగా నిలవాలని తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రజల కోసం సూచించారు ఆయా గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి కే మోహన్ రావు చీముల జడల నగేష్ అజ్మీర బాలాజీ ఓరా వెంకటేశ్వర్లు దాసరి శ్రీను మెట్టు అనిల్ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

















## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందుచేత



**చెగుంటా మే 25 నవభూమి –** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మొయ్యా నర్సవ్వ చనిపోయిన విషయం తెలుసుకొని చేగుంట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ శని వారం రోజు న 50కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎగ్గడి శేఖర్ కొమ్ము శ్రీనివాస్ మొయ్యా రాజు ఎగ్గడి నర్సింలు మోడమైన బాలేల్లం ఎగ్గడి వెంకటి వాళ్ళు పాల్గొన్నారు

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఉపాధ్యాయుల ప్రదర్శన



**చేగుంట మే 25 నవభూమి–** మెదక్ జిల్లా చేగుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన పహల్గాం ఉగ్ర దాడిలో అమరులకు, వీర జవాన్లకు, నివాళులర్పించి మౌనం పాటించడం జరిగింది. జవాన్ల వీరోచిత పోరాటానికి, ధైర్యసహసాలకు, నైతిక మద్దతుగా తిరంగా జండా ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రావుల వెంకటేష్, బాల పోచయ్య, మల్లికార్జున్, తిరుపతి రెడ్డి, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, చల్లా రామకృష్ణ, రాజశేఖర్, పట్లూరి యాదగిరి, విజయ్ సేనా రెడ్డి, ఉపాధ్యాయులు కర్రే సిద్ధిరాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, పూర్ణచందర్, సుమతి, అమరేశ్వరి, సంగీత, సంతోషిమాత, స్వరూప రాణి, శ్రీలత, వనిత, మౌనిక, కిషన్, రాములు, సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు నారాయణ



**రామకృష్ణాపూర్–నవభూమి–** పట్టణ క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 ప్రధాన కార్యదర్శిగా మెరుగు నారాయణ ను శనివారం నియమించినట్లు క్లబ్ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలో మరికొంతమందితో పూర్తి స్థాయి కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్, మామిడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత

- రూ.8.34 కోట్ల డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన
- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, మే 24:** డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యతగా పరిష్కారానికి కృషి చేస్తానని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీఓ కాలనీ, నల్లగండ్ల హుడా కాలనీలలో రూ.6.74 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ శంకుస్థాపన చేశారు. రూ.1.60 కోట్ల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో చేపట్టబోయే భూగర్భ మురుగునీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, వి.గంగాధర్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని శిల్ప వ్యాలీ, మాధవ హిల్స్ కాలనీలలో పైపులైను పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. డ్రైనేజీ నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో, అత్యవసరమైన చోట ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, బి.గోపాల్ యాదవ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారా? ఇసుక లారీల అడ్డానా?

- ప్రతినిత్యం పద్మవ్యూహం
- మంగపేటలో కిలోమీటర్ల మేర భారీ బారులుగా ఇసుక లారీలు
- నిత్యం ట్రాఫిక్ అంతరాయం, రాకపోకలకూ ఆటంకం

**మంగపేట, మే24(నవభూమి):** మంగపేట మండలం లోని గంపొని గూడెం, మల్లూరు, చుంచుపల్లి ఆసాంతం ప్రధాన రహదారిగా కాకుండా ఇసుక లారీల అడ్డాగా కన్పిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం నిర్మించిన ప్రధాన రోడ్డు మార్గాన్ని ఇసుక లారీలు అమాంతంగా ఆక్రమించాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు చివరికి ప్రమాదాలకు గురికావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

చివరికి ప్రాణాధారమైన అంబులెన్సుల రాకపోకలకు కూడా తీవ్రమైన ఆటంకాన్ని కలిగిస్తున్న ఆ మార్గం.. నిత్యం ప్రమాదభరితంగా పరిణమించింది. ఈ చిత్రాలే ఇందుకు నిదర్శనంగా కన్పిస్తున్నాయి. ప్రాణాపాయ స్థితిలో నిమిషాల వ్యవధిలో చేరుకోవాల్సిన అంబులెన్స్ వాహనం కూడా రెండు గంటలపాటు ఈ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొని కొట్టుమిట్టాడిందంటే అతిశయోక్తి కాదు.మంగపేట మండలం లోని గంపొని గూడెం, మల్లూరు, చుంచుపల్లి ఇసుక ర్యాంపులకు వెళ్లి వచ్చేందుకు ఏటూరునాగారం నుండి మణుగూరు మార్గంలో ప్రధాన రహదారి వెంబడి శనివారం కూడా కిలోమీటర్ల మేర నిలిచి ఉన్న ఈ ఇసుక లారీలే.. ట్రాఫిక్ తీవ్రత కారణానికి ప్రధాన సాక్ష్యాలు.

**పట్టించుకోని సంబంధిత అధికారులు..**

మంగపేట మణుగూరు ప్రధాన రహదారిపై ఇసుక రవాణా చేస్తున్న లారీలతో గ్రామస్తులు నిత్య నరకం అనుభవిస్తున్నారు. అయినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో లారీలతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన చేసి అడ్డుకున్న ప్రజాప్రతినిధులు ఇప్పుడు నోరు మెదపకపోవడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు ఇసుక లారీలతో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తే అధికారులు కనీసం పట్టించుకున్న పాపానపోవడం లేదని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతం గా ఉండటమే మేము చేసుకున్న పాపమా అని పాలకులను అధికారులను ప్రశ్నిస్తున్నారు.







